RNI-APTEL/2013/48347

# రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి

ఆధ్యాత్మిక న్యూస్ పేపర్




A.K.C.Colony, Church Road,
Malkapuram Police Station Backside,
Visakhapatnam, Andhra Pradesh, INDIA.
E-mail : rcf2011mnm@gmail.com. | ✆:+91-9396235152.

Published from : VISAKHAPATNAM | సంపుటి :11 | సంచిక :4 | ఎడిటర్ : ఎస్.నాగేశ్వరరావు (జీవన్) | 2022 ఏప్రిల్ | పేజీలు :4 | వెల : అమూల్యం.










## చింతపల్లి ఏజెన్సీ, జి.కె.వీధి ప్రాంతంలో దేవునికి మహిమకరముగా జరిగిన సేవకుల ఉజ్జీవ సదస్సు



12 మంది సేవకులతో దైవజనులు సామ్యూల్ పాల్ గారు, జీవన్ గారు

**విశాఖ, న్యూస్‌లింక్ :** విశాఖ జిల్లా చింతపల్లి సమీప జి.కె.వీధి అనే ప్రాంతములో 12 మంది సేవకులతో దేవునికి మహిమకరముగా సేవకుల ఉజ్జీవ సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఏజెన్సీ ప్రాంత సేవకులు 12 మందిని దైవజనులు గణేష్ గారు, ఇస్సాకు గారు, సమకూర్చగా దైవజనులు శామ్యూల్ పాల్ గారు మునుపెన్నడు వినని అద్భుత సందేశమును దాదాపు 2 గంటల పాటు అందించారు. ఎడిటర్ జీవన్ గారు సేవకులను పురిగొల్పే వాక్యాన్ని అందించారు. వాక్యానంతరం సేవకులంతా ఈ రోజు సందేశం మమ్మునెంతో బలపరచిందని మాలాంటి వారికి ఇలాంటి వాక్యం చాలా చాలా అవసరమని, వారి ఆనందాన్ని వ్యక్తపరిచారు.

### దైవసేవకులకు చిరు సహాయం

దైవజనులు శామ్యూల్ పాల్ గారు, ఇస్సాకు గారు, సందీప్ గారు, జీవన్ గారు, ఈ నలుగురు కలిసి సేవకులకు **రైస్‌బ్యాగ్, ప్రభుబల్ల సామాగ్రి, కొంత కాలముకు సరిపడే నిత్యావసర వస్తువులు కిరాణా మరియు కూరగాయలు వంటివి సుమారు 25 రకాల వస్తువులను** అందజేయగా సేవకులంతా మహానందముతో పొందుకొని దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తూ గృహాలకు వెళ్ళడమైనది. సమస్త మహిమ, ఘనత ప్రభావములు దేవునికే చెల్లును గాక.




సేవకులకు సహాయమందిస్తున్న దృశ్యాలు

## ఒరిస్సా లో జె.సి.హోమ్ పరిచర్య



ఒరిస్సా హోమ్‌లో పిల్లలతో దైవజనులు సామ్యూల్ పాల్ గారు, జీవన్ గారు

**ఒరిస్సా, న్యూస్‌లింక్ :** 2022 మార్చి 23న ఒరిస్సా & ఆంధ్ర బోర్డర్ అయిన పాతపట్నం అనే ప్రాంతములో ఒక అనాధ పిల్లల ఆశ్రమము నడిపించబడుతుంది. ఆ హోమ్ నిర్వాహకులు మోషే గారు, "అయ్యా ఈ హోమ్ మీరే నడిపించాలి" అని రిక్వస్ట్ చేయగా దైవజనులు సామ్యూల్ పాల్ గారు, జీవన్ గారు, బ్రదర్ వెంకట్ గారు జె.సి.హోమ్‌లో బిడ్డలు కలిసి ఆ హోమ్‌ను దర్శించి 2 రైస్ బ్యాగ్స్ కిరాణా సామాగ్రి ఇవ్వడమైనది. తరువాత ఫ్రిడ్జ్ తెరిచి చూడగా కూరగాయలు ఏమి లేవని చెప్పగానే వెంటనే మార్కెట్‌కి వెళ్లి కొన్ని దినాలకు సరిపడా కూరగాయలు, గుడ్లు, ఫ్రూట్స్ తీసుకొని వాళ్ళకు అందజేసారు. సామ్యూల్ గారు పిల్లలకు వాక్యమును బోధించగా జె.సి.హోమ్ పిల్లలు ఆ హోమ్‌లో పిల్లలకు పాటలు నేర్పించి ఆనందింపజేసారు. జీవన్ గారు పిల్లలను కాసేపు సరదాగా ఆటలు ఆడించి పిల్లలను సంతోషింపజేసి అనంతరం ఈ హోమ్‌ని జె.సి.హోమ్ బ్రాంచ్ గా బాధ్యత తీసుకుంటున్నామని చెప్పి భయపడవద్దని దేవుడు తప్పక సహాయము చేస్తాడని ధైర్యపరచి, బలపరచి ప్రోత్సహించారు.



పిల్లలకు ఆహారం వడ్డిస్తున్న ఎడిటర్ గారు



కూరగాయలు మరియు కిరాణా అందిస్తున్న దృశ్యం

## ఈస్టర్ సందర్భముగా దివ్యాంగ సేవకులకు సహాయం


**విశాఖ, న్యూస్‌లింక్ :** దేవుని మహాకృపను బట్టి ఏప్రిల్ 12వ తేది ఉ॥ 10 గం॥లకు దివ్యాంగులైన 15 మంది సేవకులకు పునరుత్థాన పండుగ సందర్భముగా 15 మంది (వికలాంగులు మరియు అంధులైన) సేవకులకు ఒక రైస్ బ్యాగ్ మరియు సుమారు 21 రకాల నిత్యావసర వస్తువులను అందించుటకు ప్రభువు కృప చూపించియున్నారు. ఈ కార్యక్రమమునకు పాస్టర్ సామ్యూల్ పాల్ గారు, ఇస్సాకు గారు, సందీప్ గారు మోజెస్ గారితో పాటు జె.సి.హోమ్ వారు సహాయ సహకారాలు అందించి ప్రోత్సాహించారు. ఈ కార్యక్రమములో పాస్టర్ సామ్యూల్ పాల్ గారు, సందీప్ గారు, జీవన్ గారు 15 మంది సేవకులతో ఆత్మీయ సంగతులను ముఖాముఖిగా మాట్లాడి వాక్యము ద్వారా బలపరిచారు. పాస్టర్. జాన్సన్ గారు ఈ కార్యక్రమమును నిర్వహించి, వచ్చిన వారందరికి ప్రేమవిందును సిద్ధపరిచారు. విందు అనంతరం 15 మంది సేవకులకు పునరుత్థాన గిఫ్ట్ ఫ్యాకేజిని దైవజనుల చేతుల మీదుగా అందజేయగా వారంతా సంతోష ఆనందాలతో పొందుకొని ప్రభువుని మహిమపరచగా వాళ్ళలో కొందరిని కార్‌లో సాగపడమన్నది. సమస్త మహిమ, ఘనత ప్రభావములు యేసయ్యకే కలుగును గాక.




సహాయము పొందుకున్న అంధుడైన సేవకుడు



దివ్యాంగ సేవకులకు సహాయమందిస్తున్న దైవజనులు




మిగతా భాగం 3వ పేజిలో...

## యర్రవరం లో ఘనముగా జరిగిన యేసయ్య రాకడ సువార్త సభ




**ఎర్రవరం, న్యూస్‌లింక్ :** దైవజనులు జాన్సన్ గారు వారు కలిగియున్న సంఘ బిడ్డలను ఆత్మలో మండించాలనే సదుద్దేశ్యములో ఏప్రిల్ 12వ తేది సా॥ 6 గం॥లకు యేసయ్య రాకడ సువార్త సభను నిర్వహించడమైనది. ఈ సభకు చుట్టుప్రక్కల సంఘముల వారిని కూడా ఆహ్వానించగా, వారంతా సభలో పాల్గొన్నారు. దైవజనులు సామ్యూల్ గారు, జీవన్ గారు యేసయ్య రాకడకు ఏ విధముగా సిద్ధపడాలో ఆ ప్రజలకు అర్థమయ్యే రీతిలో చక్కగా వివరించి బోధించారు. వాక్యము విన్న విశ్వాసులంతా ఆత్మతో నింపబడి, బలపరచబడి మండించబడి కృతజ్ఞతతో ప్రభువుని స్తుతించారు.

**(మిగతా భాగం 2వ పేజిలో)**

**క్రీస్తు సర్వమానవాళి కొరకు మరణించి, తిరిగిలేచిన గుడ్ ఫ్రైడే, ఈస్టర్ గురించి నీ తోటి వారికి చెప్పావా?**




**రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి** పాఠకులకు, ప్రకటనదారులకు, **గుడ్‌ఫ్రైడే & ఈస్టర్** శుభాకాంక్షలతో వ్రాయునది -

పత్రికా పక్షముగా మరోసారి మీ ముందుకు వచ్చేందుకు పొందుకున్న కృపను బట్టి దేవునిని స్తుతిస్తూ గుడ్‌ఫ్రైడే మరియు ఈస్టర్ సందర్భాలు మనకు ఎంతో సంతోషాన్ని, ఆనందాన్ని అందించేవిగా వున్నట్లు నేను వేరేగా చెప్పనక్కరలేదు గాని ఆ సంతోషానందాలు మనము మాత్రమే గాక మనతో పాటు ఈ సమాజములో జీవిస్తున్న అన్యజనాంగమునకు అందిస్తే ఎంత బాగుంటుందో అనడం కంటే ప్రభువును సంతోషపరచే గొప్ప కార్యము అని తలంచగలిగితే తద్వారా దేవునికి మహిమ కల్గుతుంది. అలాగే దేవుని సువార్తను అందించుట ద్వారా కొంతమందినైనా అగ్నిలో నుండి (నరకమునుండి) తప్పించగల్గుతామన్నదే నా సద్భావం **- యూదా 1:23 "అగ్నిలోనుండి లాగినట్టు కొందరిని రక్షించుడి".** మీరేమంటారు ? ఖచ్చితముగా అవునంటారు అనేది నా భావన.

**అయితే మరింకెందుకాలస్యం :-** ఈ **గుడ్‌ఫ్రైడే, ఈస్టర్** సందర్భములను ఆధారము చేసుకొని మన స్నేహితులు, బంధువులు, రక్త సంబంధికులు, మన చుట్టుప్రక్కల ఉన్న వారందరికి ఈ గొప్ప సువార్తను ప్రకటిద్దాము.

**సువార్త ప్రకటించే విధానం :-** సువార్త పత్రికల ద్వారా, క్రొత్త నిబంధన పుస్తకము ఇచ్చుట ద్వారా ఒక చిన్న స్వీట్ బాక్స్ లేదా మీకు ఏ విధముగా అవకాశముంటే ఆ విధముగా దగ్గరలో వున్న వాళ్ళకు అయితే వాళ్ళ దగ్గరకు వెళ్ళి, దూరముగా ఉన్న వాళ్ళయితే మొబైల్, వాట్సాప్, కాల్, ఇతర మీడియా సౌకర్యము ద్వారా **ఈస్టర్** సందర్భముగా వారికి ఈ గొప్ప సువార్తమానమును అందించగలిగితే అప్పుడే మన జీవితాల్లో నిజమైన **గుడ్‌ఫ్రైడే & ఈస్టర్** సంతోషాలను అనుభవించగలుగుతాము. ఆల్ ది బెస్ట్. దేవుడు మీకు తోడైవుండి ఈ ఈస్టర్ సందర్భముగా మీ ద్వారా కొంతమందినైనా రక్షించును గాక.

ఎడిటర్

## ఘనంగా జరిగిన యేసయ్య రాకడ సువార్త సభ


**(మొదటి పేజి తరువాయి భాగం)**

సభ నిర్వాహకులు పాస్టర్. జాన్సన్ గారు (కళ్ళు కనిపించకపోయినా), జాన్సన్ గారి భార్య పాస్టరమ్మ గారు ఆ రోజు ఉదయం నుంచి రాత్రి మీటింగ్ అనంతరం వరకు అలుపెరగక ఒక్క నిమిషము కూడా కూర్చోకుండా కష్టపడి గొప్ప పరిచర్య చేయడం చాలా ఆశ్చర్యాన్ని కలుగజేసింది వారు ఎంతైనా అభినంద నీయులని వారు సన్మానమునకు అర్హులని చెప్పుతూ సంఘము వారిని చూసి నేర్చుకొని ప్రార్థించే వారిగాను, పరిచర్య చేసేవారిగాను, ఫలించెడివారిగాను ఉండాలని ప్రోత్సహించారు. దేవుడు వారి కుటుంబాన్ని సంఘాన్ని బహుగా ఆశీర్వదించాలని ప్రార్థించి ప్రోత్సహించారు.










## కృపాయుగములో విస్తరించే... "యేసయ్య కృప"

మూలవాక్యము : 2 తిమోతి 2:1

నా కుమారుడా, క్రీస్తు యేసునందున్న కృపచేత బలవంతుడవు కమ్ము.

### పార్ట్-3

**రోమా 5:19-21** ఈ వాక్యము ఆధారము చేసుకొని నేటి క్రైస్తవులలో వాక్యము తెలిసిన విశ్వాసులు, నాయకులు, మరియు కొందరు సేవకులు సహితము మనము పాపులమండి, నీతిమంతుడు ఒక్కడు లేడు అండి అంటూ వారి యొక్క రహస్యమైన, బలహీనమైన పాపాలను జయించలేక సమర్థించుకుంటూ, పాపాలలో దొర్లుతూ, మరలా బల్లలో చేయి వేసి వారి బలహీనతలను కడుగుకుంటూ, పరవాలేదులే యేసుక్రీస్తు కృపామయుడు, కరుణామయుడు మనల్ని అర్థము చేసుకుంటాడు. దావీదు అంతటి అభిషిక్తుడే బత్సెబతో వ్యభిచారము చేసి ఆమె భర్త ఊరియాను చంపించేస్తే దేవుడు క్షమించేసాడు, అంటూ వారిని వారు సమర్థించుకుంటూ సైతాను మోసములో పడి కొట్టిమిట్టాడుతున్న అనేకులు సార్వత్రిక సంఘములో ప్రపంచవ్యాప్తంగా కోకొల్లలు. ఎందుకనగా **(రోమా 2:14-16)**.

ధర్మశాస్త్రము లేని అన్యజనులు స్వాభావికముగా, ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలను చేసినయెడల వారు ధర్మశాస్త్రము లేని వారైనను, తమకు తామే ధర్మశాస్త్రమైనట్టున్నారు. అట్టి వారి మనస్సాక్షి కూడా సాక్ష్యమిచ్చుచుండగను వారి తలంపులు ఒక దాని మీద ఒకటి తప్పు మోపుచు తప్పు లేదని చెప్పుచుండగను, ధర్మశాస్త్ర సారము తమ హృదయముల యందు వ్రాయబడినట్లు చూపుచున్నారు. దేవుడు నా సువార్త ప్రకారము యేసుక్రీస్తు ద్వారా మనుష్యుల రహస్యములను విమర్శించు దినమందు ఈలాగు జరుగును. అనగా అన్యజనులు 'మనస్సాక్షి' అనే ధర్మశాస్త్ర గ్రంధాన్ని కలిగియున్నారు. అన్యజనుల కాలము సంపూర్తి అయ్యేటంత వరకు ఆయన యొక్క కృప వారి జీవితములో ఎటువంటి పాపపు క్రియలు ఉన్నను దేవుడు ఆయన కృపను విస్తరింపజేసి అట్టివారిని వారి వారి జీవితకాలములో ఏదో ఒక సమయములో రక్షణ ప్రణాళికలోనికి తీసుకు వస్తాడు.

**ఉదా:-(2)**

### ఒక క్రైస్తవుని జీవితములో విస్తరించే దేవుని కృప

(ఎఫెసీ॥ 4:4-7).

అయితే యేసుక్రీస్తు రక్తములో కడుగబడిన దేవుని బిడ్డగ మారిన వారి పట్ల కృప ఈ క్రింది విధముగ విస్తరిస్తుంది.

..... (తరువాయి భాగం వచ్చే సంచికలో)











# చిన్న పాలా!

## బిషప్. డా॥ ఎర్నెస్ట్ పాల్ కొమానపల్లి గారు

## భాగం - 3

1వ పేజి మిగతా భాగం...

**(గత సంచిక తరువాయి భాగం)**

### అధ్యాయము - 2

మీరు నా మాట శ్రద్ధగావిని నా నిబంధనను అనుసరించి నడిచినయెడల మీరు సమస్త దేశ జనులలో నాకు స్వకీయ సంపాద్యమగుదురు. నిర్గమ॥ 19:5.

అనాదియందే కొమానపల్లి వంశీయులను దేవుడు ఎన్నుకొని తనకొరకై ప్రత్యేకపర్చు కొన్నాడని వారి జీవిత చరిత్ర స్పష్టం చేస్తున్నది.

కొమానపల్లి గ్రామము ప్రాచీనమైనది. అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమందలి తూర్పు గోదావరి జిల్లాలోని ఒక కుగ్రామము. వరిపొలాలు, కొబ్బరి, అరటి తోటలు, చెరువు చుట్టూ తాటి, కొబ్బరిచెట్లు, పంటకాలువలతో ఆహ్లాదకరమైన వాతావరణముగల ప్రదేశం. 150 సంవత్సరాల క్రితం బిషప్‌గారి ముత్తాత, వెంకన్న అనే యవ్వనస్థుడు కొమానపల్లి గ్రామములో నివసించాడు.

ఆ దినాల్లో ధవళేశ్వరం, విజ్జేశ్వరం మధ్య గోదావరిపై ఆనకట్ట కట్టుటకు మిలిటరీ ఇంజనీరు సర్ ఆర్థర్‌కాటన్ దొర 1847 ఏప్రిల్‌లో 1300 మంది కూలీలతో పని



ఆనకట్ట నిర్మాణంలో పాల్గొన్న కార్మికులు

ప్రారంభించాడు. ఆనకట్ట నిర్మాణం 5 సంవత్సరాలు జరిగింది. కొమానపల్లి గ్రామము నుండి కొందరు ఆనకట్ట నిర్మాణానికి కూలీలుగా వెళ్ళుచుండగా, వెంకన్న కూడా వారితో వెళ్ళాడు. కాటన్ దొర మిషనరీలుగా వచ్చిన జార్జిబీర్, విలియం బౌడెన్‌లను ఆహ్వానించి, కూలీలకు సువార్త ప్రకటింపజేసాడు. అనేకులు యేసు ప్రభువును తమ స్వంత రక్షకునిగా అంగీకరించి, అన్యదేవతలకు మ్రొక్కుట మానివేసారు. యేసు క్రీస్తు నందలి విశ్వాసములో దినదినము ఎదిగిన వారిలో కొమానపల్లి వెంకన్న ఒకడు.

రక్షణ పొందిన సంతోషముతో ఒకనాడు వెంకన్న తన ఊరికి వెళ్ళాడు. తల్లిదండ్రులు, బంధువులు, ఇరుగుపొరుగులు వెంకన్నలోని మార్పును గమనించారు. విగ్రహాలను పూజింపక, మతాచారాలను పాటించక వేరే మతమును స్వీకరించినందుకు వెంకన్న వారి ఆగ్రహానికి గురిఅయ్యాడు. కుటుంబస్తులు అవమానాన్ని సహించలేక వెంకన్నను ఇంటి నుండి బయటకు వెళ్ళగొట్టారు. గ్రామస్తులు, గ్రామ పెద్దలు కొట్టి, బెదిరించారు. అయినా వెంకన్న బెదరలేదు. యేసుప్రభువును విడిచి పెట్టనన్నాడు. వారు కోపముతో అతనిని కొట్టి చంపుటకు కర్రలతో తరుముచుండగా తప్పించుకొని పారిపోయి గోదావరి నదిలోనికి దుమికి ఈదుకొంటూ అవతలనున్న నర్సాపురం



నదిలోకి దుమికిన వెంకన్న (ఊహా చిత్రం)

చేరాడు. అక్కడ ఉన్న క్రైస్తవ మిషనరీలు బీర్, బౌడెన్‌లు వెంకన్నను చేరదీసి వారి హౌస్‌బోటులో పనికి పెట్టుకొన్నారు.

ఇంగ్లండ్‌లో డేవన్‌షైర్ నివాసులైన బీర్, బౌడెన్ దొరలు నర్సాపురం వచ్చి సువార్తను అందించి బ్రదరన్ మిషన్ ప్రారంభించారు. అదే గోదావరి డెల్టా మిషన్‌గా మారింది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో జి.డి.యం సంఘాలు స్థాపింపబడినవి. వెంకన్న జి.డి.యం సంఘ సభ్యుడయ్యాడు. తరువాత ఒక క్రైస్తవ స్త్రీతో వివాహము జరిగింది. వారికి దానియేలు అనే కుమారుడు జన్మించాడు. తరువాత సంతానం కలుగనందున యాకోబు అనే అబ్బాయిని దత్తత తీసికొని పెంచారు. నర్సాపురంలోని క్రిస్టియన్ పేటలో మంచి విశ్వాస కుటుంబముగా వెంకన్న వర్ధిల్లాడు.

నర్సాపూర్‌లో రక్షింపబడిన కుటుంబాలలో మొదటివాడు చదలవాడ జోసఫ్ ఆయన భార్య సోఫియాలు. వారి కుమార్తె పానెమ్మను కొమానపల్లి దానియేలు కిచ్చి వివాహము జరిపించారు. వారికి ఏడుగురు సంతానం. ఆరుగురు కుమారులు, ఒక కుమార్తె. రెండవ కుమారుడు జోసెఫ్ డానియేల్ బర్మా వెళ్లి పని చేసి వచ్చి పెద్ద ఇల్లు కట్టాడు. దానిలో అన్నదమ్ములంతా నివాసముండి ఐక్యతగల క్రైస్తవ కుటుంబానికి మాదిరి చూపారు.

జోసఫ్ డానియేల్, ఆబోతు నర్సయ్య సుజనమ్మల రెండవ కుమార్తె నయోమిని వివాహ మాడాడు. తరువాత లేసు వ్యాపారం మొదలుపెట్టి ఉత్తరముననున్న డెహ్రాడూన్, ముస్సోరి కొండ ప్రాంతాలలో వ్యాపారం చేసాడు. వారికి ఏడుగురు కుమారులు, ఒక కుమార్తె పుట్టారు. కుమారులతో కలసి లేసు వ్యాపారం చేసి బాగా వృద్ధిచెందాడు.

నయోమి, జోసఫ్ డానియేల్ దంపతుల జ్యేష్ఠకుమారుడు సుదర్శన్ జోసఫ్‌గారు 23-1-1908 లో జన్మించారు. చిన్న వయస్సులోనే నర్సాపురం రైలుమార్గ నిర్మాణములో పనిచేసి తండ్రి గృహ బాధ్యతలలో సహాయపడ్డారు. హైస్కూలు విద్యను మధ్యలోనే ఆపి తండ్రితో లేసు వ్యాపారం కొరకు యూరోపియన్ అమెరికన్ మిషనరీలు ఉండే ఉత్తరప్రదేశ్, ముస్సోరి, డెహ్రాడూన్ ప్రాంతాలు తిరిగి మంచి వ్యాపారం చేసారు. వివాహ వయసు వచ్చినప్పుడు వీరభద్రపురం నివాసులైన మల్లెపూడి యోసేపు, చార్లెట్ దంపతుల కుమార్తెయైన మిరియాంను 1931వ సంవత్సరంలో వివాహమాడారు. మిరియాం తన 17వ యేటనే మిషనెరీ టి.జె.టిల్సిలీ గారిచే నీటి బాప్తీస్మము పొంది, విశ్వాసములో బలపడినది. గొప్ప ప్రార్థనాపరురాలు. ప్రవక్త్రి. దేవుని వాగ్దానములను హృదయములో భద్రపరచుకొని, పట్టుదలతో ప్రభువు ఆ కార్యము నెరవేర్చు పర్యంతము దానియేలు వలె కన్నీటితో ప్రార్థించేది. లేసు అల్లుటలో నిపుణురాలు. తాను అల్లిన లేసు అమ్మి కుటుంబ అవసరతలను తీర్చేది. సుదర్శన్ జోసఫ్ గారు వ్యాపారము కొరకు ఉత్తరమున నున్న పలుప్రదేశాలలో సంచరించుచుండేవారు.

ఒకప్పుడు సుదర్శన్ జోసెఫ్‌గారు ముస్సోరిలో కొన్ని నెలలు ఉండవలసిన వచ్చింది. అక్కడ మిషనెరీల కుటుంబాలు ఎక్కువగా ఉండేవి. ఇండియాలో తయారైన లేసులంటే వారికి ఇష్టము. అక్కడ సుదర్శన్ జోసెప్‌గారికి లేండోర్‌లో నున్న స్వీడిష్ అమెరికన్ మిషనెరీలైన లిండన్ కుటుంబము పరిచయమయింది. వారి ఇంటికి తరచుగా వెళ్ళేవారు. లిండన్‌లు సువార్త ప్రకటించగా సుదర్శన్ జోసెఫ్‌గారు మారుమనస్సు పొంది నిజమైన క్రైస్తవ సంపూర్ణ సత్యమును తెలిసికొన్నారు. జూలై 13, 1938 లో నీటి బాప్తీస్మము పొంది, జూలై 23వ తేదీని పరిశుద్ధాత్మతో నింపబడ్డారు. ఆనాడే దేవుని సేవకై పిలుపును పొందాడు. తన 30వ ఏట లేసు వ్యాపారం వదిలి, దేవుని పిలుపుకు లోబడి సువార్త ప్రకటించుటకై తిరిగి ఆత్మతీవ్రతతో ఇంటికి రాగా - తల్లిదండ్రులు కుమారుని చూచి, ఆయన మాటలు విని, దిగ్భ్రాంతి చెందారు.

**(తరువాయి భాగం వచ్చే సంచికలో...)**



నీ సంపాదన అంతయు ఇచ్చి బుద్ధి సంపాదించుకొనుము. దాని గొప్ప చేసినయెడల అది నిన్ను హెచ్చించును. - సామె 4:7-8

# బైబిల్ బుక్ షోరూమ్

వరుణ్ బజాజ్ ప్రక్కన, పాత గాజువాక, విశాఖ-26.

కస్టమర్ల కోరిక మేరకు ఈ ఆఫర్ మరొక 3 రోజులకు పొడిగించడమైనది.

## ఈస్టర్ ఆఫర్

APR 18-20 2022

టైమింగ్స్ ఉ॥ 10.30 - రా॥ 8 వరకు

ఈ ఆఫర్ 3 రోజులకు పొడిగించబడింది

- అన్ని రకాల భాషల
- బైబిల్స్
- పెద్ద అచ్చు
- తెలుగు - ఇంగ్లీష్
- డబుల్ కలర్
- కటింగ్
- కొరియా బైబిల్స్
- చిల్డ్రన్ బైబిల్స్
- ఇంకా మరెన్నో వెరైటీస్.

మీ కోసం...

DISCOUNT ! UPTO 10% to 70%

OFFER EXTENDED FOR 3 DAYS ONLY

- ఆర్డినరీ బైబిల్ కేవలం - ~~299/-~~ -229/-
- వాల్ ఫ్రేమ్ (పెద్దది) - ~~1200/-~~ -999/-
- వాల్ ఫ్రేమ్ (A3) - ~~550/-~~ -399/-
- వాల్ ఫ్రేమ్ (A4) - ~~399/-~~ -245/-
- ద్రాక్షారసం బాటిల్ - ~~100/-~~ - 79/-
- ద్రాక్షారసం ట్రే - ~~800/-~~ -645/-
- ద్రాక్షారసం గ్లాసులు (స్టీల్ & ప్లాస్టిక్)
- బ్రెడ్ పాకెట్స్, బౌల్స్
- వైన్ గ్లాసెస్.

- కీచైన్స్
- స్కార్ఫ్స్
- బుక్స్, సాంగ్స్ బుక్స్
- చరిత్ర గ్రంధాలు
- కాంగోస్, బ్యాంగోస్
- డప్పు / రౌండ్ / హ్యాండ్ కంజర్లు
- వాక్యము చెప్పే కాలింగ్ బెల్స్
- గంట గంటకు వాక్యము చెప్పే గడియారములు
- వాక్యముతో కూడిన బెడ్ ల్యాంప్స్, లైటింగ్ పెన్స్, ఇంకా మరెన్నో

BIBLE BOOK SHOWROOM
inbetween Lata Hospitals & Varun Bajaj, OLD GAJUWAKA.
✆ 888 528 3338, 888 538 3338

రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి ఆధ్యాత్మిక మాస పత్రిక
12వ వార్షికోత్సవ సందర్భముగా
AMMA FOUNDATION

# యేసయ్య రాకడ సువార్త సభలు

2022

MAY 5 6 7 8 2022
గురు శుక్ర శని ఆది

ప్రతిరోజు సా॥ 6 గం॥లకు

స్థలం: మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక, విశాఖపట్నం-530011.

SPEAKER: ఎస్. సామ్యూల్ పాల్ గారు
SPEAKER: అభినయ్ దర్శన్ గారు
SPEAKER: భోగి శాంతా రావు గారు
SPEAKER: పాస్టర్ జీవన్ గారు

స్తుతి ఆరాధన బ్రదర్ శ్రీకాంత్ గారు & టీమ్.

ప్రేమతో ఆహ్వానించువారు
బేతేల్ సంఘ సభ్యులు
✆ 888 538 3338.

# UNITED CHURCH

Regd.No.516 of 2014 (CBCNC Regd.No. 16 of 1948-49) Malkapuram (P.O), Visakhapatnam-11. Ph:2709634.

యునైటెడ్ చర్చ్ సంఘ పెద్దలకు, విశ్వాసులకు
ఆర్.సి.ఎఫ్ పాఠకులకు, క్రైస్తవ నాయకులకు మరియు సేవకులకు

## పునరుత్థాన HAPPY EASTER శుభాకాంక్షలు

UNITED CHURCH GOSPEL VAN

Rev. D. DYVA PRASANNA KUMAR M.Div., M.Th
Pastor - ✆ 9951892090.

Rev. G. YESUPADAM M.A., B.D.
Pastor - ✆ 9666992678.

Rev. B. SURYA PAUL B.Sc., B.D.
Pastor - ✆ 9618034415.

P. SUVARNA RAJU B.A., P.G.D.M.M.
Deacon Board Chairman
✆ 9247417775.

M. J. DIWAKAR
Treasurer - ✆ 9160076471.

N. MARTIN LUTHER M.A., B.L.
Secretary - ✆ 9885403554.

*Printed, Published , Edited and Owned by Sandiparthi Nageswara Rao, D.No. 8-11-25, Beside Latha Hospital, Heaven way Road, Old Gajuwaka, Visakhapatnam - 530 026, Andhra Pradesh. Cell : 9396235152*
*Printing : RATNA OFFSET PRINTERS.*